



## విద్యుత్ అంతరాయం - నిలిచిన ఆధార్ క్యాంప్


# RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 24 శనివారం సంపుటి : 28 సంచిక : 42


### ఎమ్మెల్యే అన్నాను మర్యాద పూర్వకంగా కలిసిన

## నూతన ఎంపీపీ అభ్యర్థి బండి



అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబును మార్కాపురం మండల నూతన ఎంపీపీ అభ్యర్థి బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో నూతన ఎంపీపీ, పలువురు నాయకులు ఎమ్మెల్యే అన్నాను కలిసిఘనంగా సన్మానించి ముఖ్య మంత్రి జగనన్నకు,ఎమ్మెల్యే అన్నా రాంబాబు కి కృతజ్ఞతలు తెలిపారు. 3లో

## 40 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 32 వార్డ్ లో వైసీపీకి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నియోజవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి సమక్షంలో వారు తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోచేరిన వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తమని అన్ని రకాలుగా దగా చేసిందని, తమ బతుకులు బాగు పడాలంటే మార్కాపురం ప్రత్యేక జిల్లా తోనే సాధ్యమని, 3లో

### సిఎం జగన్ ను కలిసిన

## పశ్చిమ నేతలు









..2వ పేజీలో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

24 శనివారం,ఫిబ్రవరి 2024

# విద్యుత్ అంతరాయం - నిలిచిన ఆధార్ క్యాంప్

అగ్ని న్యూస్,పొదిలి: సచివాలయం 3 లో ఆధార్ క్యాంప్ కొనసాగుతుండగా విద్యుత్ అంతరాయం తో దాదాపు గంట నుంచి సేవలు నిలిచిపోయాయి. ఆధార్ సంబంధించిన చేర్పులు, మార్పులు,శిశు ఆధార్ వంటి సమస్యలకు ప్రజలకు సౌకర్యంగా సచివాలయలలో ప్రభుత్వంఆదార్ క్యాంప్ లు నిర్వహిస్తుంది.విద్యుత్ అంతరాయం తో ఆధార్ క్యాంప్ కు వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాటూరి వారిపాలెం సచివాలయం 6 లో ప్రతి రోజు ఆధార్ కు సంబంధించిన సమస్యలు పరిష్కరించబడనని డిజిటల్ అసిస్టెంట్ వెంకట్ తెలిపారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

# సిఎం జగన్ ను కలిసిన పశ్చిమ నేతలు

అగ్ని న్యూస్, ఒంగోలు: ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం ఒంగోలు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని పశ్చిమ ప్రకాశం నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.సిఎం జగన్ ను కలిసిన వారిలో రాష్ట్ర ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ లు ఉన్నారు.వీరితో పాటు రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లు సిఎం జగన్ మోహన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం



అగ్ని న్యూస్,గిద్దలూరు:ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని సీనియర్ మెడికల్ ఆఫీసర్ సంజీవ్ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ సుమయ తెలిపారు.మండలంలోని దంతెరపల్లె గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు , గ్రామ ప్రజలకు ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్. అనిల్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లడుతూ మనం తాగేనీరు, తీసుకొనే ఆహారపదార్థాల్లో ఫ్లోరైడ్ 1.5 శాతం అధికంగా ఉన్నందున ఈ వ్యాధి బారిన పడుతున్నామన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి దంత, ఎముకల సంబంధిత లక్షణాలు అధికంగా ఉంటాయని, ముఖ్యాంగా ఎముకల్లోని గుజ్జుపోయి గుల్లగా మారిపోతాయన్నారు. అందుకే చిన్న చిన్న దెబ్బలు తగిలి నా ఎముకలు విరిగి పోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు కాల్షియం అధి కంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యం పి హెచ్ ఈ ఓ జి . బాదరయ్య, ఎం పి హెచ్ ఎస్ మెయిల్ ఆర్ వెంకటేశ్వర్లు ఎం పి హెచ్ ఎస్ ఫిమేల్ లక్ష్మీదేవి మరియు ఆశలు ఏఎన్ఎంలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు:సచివాలయ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని గిద్దలూరు నగర పంచాయితీ కమిషనర్ వి, శ్రీనివాసరావు తెలిపారు.నగర పంచాయితీ పరిధిలోని గణేష్ నగర్, ఏబీయమ్ పాలెం వార్డు సచివాలయాలను శుక్రవారము నాడు తనిఖీ చేసి పలు దస్త్రాలను హాజరు పట్టిక ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించి సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించాలి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురించి అడిగి తెలుసుకుని ఇంటిపన్ను, నీటి పన్ను ఖాళీ స్థలము పన్నులు వసూలు వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి,వాలంటీర్స్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గాడ్గే బాబా మహారాజ్ 148వ జయంతి




అగ్ని న్యూస్, మార్కాపురం: సంత్ గాడ్గే బాబా మహారాజ్ 148వ జయంతి సందర్భంగా మార్కాపురంలో రజకులు అందరూ కలిసి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు ,పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టినటువంటి స్వచ్ఛభారత్ పథకం కి ప్రేరణ అనిపలుమార్లు చెప్పారు.బాబా సంఘసంస్కరణ ఆధ్యాత్మిక చైతన్యం స్వచ్ఛత ఉద్యమం కుల నిర్మూలన విద్యాదానం ఉద్యమం, పరిశుభ్రత, అంటరానితనం నిర్మూలన కార్యక్రమాలు ఉద్యమంగా తీసుకున్నారన్నారు. సాంఘిక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం నాణ్యమైన విద్య ,రోగులకు వైద్యం ,తలదాచుకునేందుకు నివాసం , జంతువులకు రక్షణ నిరుద్యోగులకు ఉపాధి, నిస్సహాయులకు ఆలంబనం, పేద యువతి యువకులకు వివాహం జరగాలని ఆశించి అందుకోసం జీవితాంతం కృషి చేశారు.భక్తులను ప్రోత్సహించి వారి విరాళాలతో మహారాష్ట్ర వ్యాప్తంగా 150 పాఠశాలలు, ధర్మశాలలు శరణాయాలు గోశాలలు, ఆసుపత్రులు, విద్యార్థినుల వసతి గృహాలు నిర్మించారు.వందలాది సేవా సంస్థలను ట్రస్టును నిర్మించి బాబా తన కుటుంబ సభ్యులను కాకుండ ఆ ట్రస్టుల్లో పదవులు తన సహచరుని ఎంపిక చేసి నియమించడం విశేషం. చీమల దండు అనే ఒక దళాన్ని ఏర్పాటు చేసి ఎక్కడ స్వచ్ఛత ఉంటుందో అక్కడ పరమాత్మ ఉంటాడు అనే గాడ్గే బాబా ప్రబోధించారనీ పేర్కొన్నారు. గంగానది పూర్తి పరిశుభ్రత దాని కాలుష్య రహిత నదిగా చూడాలని అది ఆయన కల అని వివిధ సందర్భాల్లో తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈయన శిష్యుడే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా శ్రీకాంత్ కోటపాటి, సురభి లక్ష్మయ్య, కనిగిరి బాల వెంకటరమణ, టీ.వీ కాశయ్య, రాచకొండ వెంకటేశ్వర్లు, పోలిశెట్టి నాగార్జున, కనిగిరి పవన్ కంచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం లో ఇంటింటికి జనసేన



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం నందు ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీ రామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు,జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, తోట కాశీరావు, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ రామక్రిష్ణ, చలపతి, సాయి, ఆదిత్య, షఫీ, తోట కోటేశ్వరరావు, పిచ్చయ్య మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఎస్టీ కోయ పేదలకు పంపిణీ చేయాలి



### - సబ్ కలెక్టర్ ను కోరిన కోయ నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను త్రిపురాంతకం కోయ కులానికి చెందిన కోయ నాయకుడు కోడిగంటి లక్ష్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. త్రిపురాంతకం లో గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములను నిరు పేదలైన కోయ కులానికి చెందిన వారికి పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. గత 25 ఏళ్లుగా నివాస స్థలాలు లేక ప్రవేటు భూములలో గుడారాలు వేసుకొని అతి దుర్భరాన్ని అనుభవిస్తున్నామని మాకు ఎక్కడ సెంటు భూమి లేదని, నిరు పేదలం అయిన మాకు వ్యవసాయ భూమి ఇచ్చి జీవనాధారం కల్పించాలని మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరారు. కోయ కులం పేరు చెప్పి కొందరు వ్యక్తులు కొండ పోరంబోకు అసైన్డ్ భూములను ఆక్రమించు కుంటున్నారని వందల ఎకరాల భూమిని చదును చేసి అక్రమంగా వ్యవసాయ బోర్లు కూడా వేశారని అటువంటి భూములను కోయ కులానికి చెందిన పేదలందరికీ పంచి పెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపాలని వారి కులాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి



అగ్ని న్యూస్, గిద్దలూరు:స్వాతంత్ర సమరయోధులు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని యోగా గురువు బి వి నారాయణరెడ్డి ,కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం గిద్దలూరులోని విట్టా సుబ్బారత్నం కళ్యాణమండపంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్వాతంత్ర ఉద్యమకారులు నరసింహారెడ్డి ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎన్జీవోస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాల్గొని పలువురికి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వేణుగోపాలస్వామి చైర్మన్ ఒబిలిబోయిన వెంకటయ్య ను ముఖ్య అతిథులు,కమిటీ సభ్యులు ఘనముగా శాలువాతో సత్కరించి నరసింహారెడ్డి చిత్రపటమును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలు సంఘ నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే అన్నాను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎంపీపీ అభ్యర్థి బండి

ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.గత కొన్ని నెలలుగా స్తబ్దుగా ఉన్న ఎంపీపీ మార్పిడి వ్యవహారం ఎట్టకేలకు అన్నా రాంబాబు చొరవతో ఒక కొలిక్కి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి రాజీనామా చేశారు. నూతన ఎంపీపీ గా బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

# 40 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

మార్కాపురం ప్రత్యేక జిల్లా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ,జనసేన ప్రభుత్వం తోనే సాధ్యమని ఉద్ఘాటించారు.పార్టీలో చేరిన వారిలో బలపాల హుస్సేన్, పెద్దదీన (ఉల్లిపాయలు ), పెద్ద దీన, చిన్న దీన, హుస్సేన్ సా, జిలాని, దీన, ఇమ్రాన్, షేక్ వలి, షేక్ ఖాసిం సా, షేక్ షానూర్,షేక్ ఇఫ్రాన్,కార్పెంటర్ మున్న,షేక్ బాబు,ఖాదర్ మస్తాన్, షేక్ మొహమ్మద్, షేక్ ఇస్మాయిల్,షేక్ గని, టైలర్ కాసిం, సుకూర్, షేక్ కరీముల్లా, మాకం కోటయ్య, మాకం దావీదు, షేక్ రియాజ్, షేక్ నాగుర్, షేక్ చాంద్, షేక్ రబ్బాని, షేక్ హుస్సేన్, షేక్ సిలార్, షేక్ రెహమాన్, మాకం రవి, మాకం మహేష్, షేక్ జిలాని, షేక్ మస్తాన్ తదితర 40 కుటుంబాలు వారు ఉన్నారు.

## అపరిష్కృత సమస్యల సాధన కోసమే నిరసన




అగ్ని న్యూస్,మార్కాపురం: అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దాదాపు లక్షా ఇరవై వేల గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. 22 వేల బ్రాంచులలో, 41కోట్ల మంది ఖాతాదారులు కలిగిన గ్రామీణ బ్యాంకుల వ్యవస్థలో సుదీర్ఘ కాలంగా ఉన్న అపరిష్కృత సమస్యల సాధనకోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారుల సంఘం,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం సంయుక్తంగా శుక్రవారం సమ్మెలో పాల్గొనడం జరిగింది. తదనుగుణంగా మార్కాపురంలో ఎపిజిబి ప్రాంతీయ కార్యాలయం ఎదుట తమ డిమాండ్ల కోసం నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధికారుల సంఘం ప్రాంతీయ కార్యదర్శి సుగుమంచి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశం లోని అన్ని గ్రామీణ బ్యాంకుల్ని స్టేట్ వైడ్ గ్రామీణ బ్యాంక్ చేస్తూ జాతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలని, ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ ఏ గత మూడు దశాబ్దాలుగా వివిధ రూపాల్లో పోరాడుతున్నది అన్నారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఎన్ ఐ టి అవార్డు ముఖ్య ఉద్దేశ్యం అనీ, ఎన్నో పోరాటాల ఫలితంగా అది సాధించుకున్నామని, అయితే ఈనాటికి చాలా విషయాల్లో అది మృగ్యం అయిందనీ, బ్యాంకు యాజమాన్యాలు ఇప్పటికైనా ఈ వివక్ష పూరిత ధోరణి విడనాడాలన్నారు. అధికారుల సంఘం నాయకులు సందీప్ మరియు వేణుగోపాల్, కృష్ణ,సుమంత్ మాట్లాడుతూ 2018 వరకు గ్రామీణ బ్యాంకుల్లోఉన్న అందరి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయమని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చినా 2010 వరకు ఉన్న వారికి మాత్రమే అమలు చేశారన్నారు. ఇప్పటికైనా మిగతావారికి కూడా త్వరలో ఇవ్వాలన్నారు.అలాగే గ్రామీణ బ్యాంకుల్లో క్రాస్ సెల్లింగ్ నిలిపి వేయాలన్నారు. రిటైరీస్ కి కంప్యూటర్ ఇంక్రిమెంట్ 1993 నుంచి అమలు చేయాలని కోరారు .అధికారుల సంఘం మహిళా నాయకురాలు సమీరా మాట్లాడుతు తాత్కాలిక ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా బ్యాంకులో సేవలు అందిస్తున్నారని వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సి ఐ టి యు కన్వీనర్ అన్ని రంగాలలో, ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను విషదీకరించారు, గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల అన్ని పోరాటాలకు సమ్మెకు తమ మద్దత్తు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు అనంతకృష్ణ,సుమంత్, రీజనల్ ఆఫీస్ సిబ్బంది మార్కాపురం జోన్ లో ఉన్న అన్నిశాఖల అధికారులు,ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- దిగువ మెట్ట అటవీ శాఖ తనిఖీ కేంద్రం వద్ద మెటల్ డిటెక్టర్ ను ఉపయోగించి వాహనాల తనిఖీ



అగ్ని న్యూస్,గిద్దలూరు:నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమ రవాణా దారులను దిగువ మెట్ట అటవీశాఖ డిప్యూటీ రేంజి అధికారి డీ. వంశీకృష్ణ హెచ్చరించారు.. డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ గిద్ద లూరు వారి ఆదేశాల మేరకు, గుండ్లకమ్మ అటవీ రేంజి అధికా రి సూచనల మేరకు వాహనాలు తనిఖీ చేయుటలో భాగంగా అ టవీశాఖలో మెటల్ డిటెక్టర్ ను ఉపయోగించి వాహనాలు తని ఖీ చేపట్టామని డిప్యూటీ రేంజి అధికారి డీ.వంశీకృష్ణ తెలిపారు.. నిషేధిత వస్తువులను అరికట్టుటలో భాగంగా మెటల్ డిటెక్టర్ ను ఉపయోగించి వాహనాలు తనిఖీచేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది అటవీశాఖ అన్నారు...దిగువ మెట్ట అటవీశాఖ తనిఖీ కేంద్రం వద్ద ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నా రు..అటవీశాఖ సంబంధించిన ఎర్రచందనం, గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు..డబ్బులు తరలించే వారు త గిన రసీదులు పెట్టుకోవలన్నారు..అలా కాకుండా పెద్ద ఎత్తున నగదు తరలిస్తూ పట్టుబడితే ఆ నగదును సీజ్ చేయడంజరుగు తుందన్నారు..ఆయన వెంట అటవీశాఖ సిబ్బంది ఉన్నారు..

## రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనపర్చిన నవోదయ విద్యార్థి



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ ం లో గల జవహర్ నవోదయ -2 విద్యార్థి గొడవర్తి హర్షిత్ వి శ్వేశ్వర్ (10 వ తరగతి) కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహించిన కే ఏ యం పి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధిం చాడని నవోదయ ప్రిన్సిపాల్ జి వి ప్రసన్న కుమార్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థి మేధస్సుల మేలు కలయిక ఇంతటి గౌరవాన్ని తీసుకు వచ్చాయి అని ఇంతటి పే రు ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థి హర్షిత్ విశ్వేశ్వర్ ను ప్రిన్సి పాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## అంకురార్పణ తో మొదలైన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు





అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు గ్రామం లో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగో పాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం మొదలయ్యాయి.ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, ఆలయ ధర్మ కర్త జవ్వాజి విజయ భాస్కర రావు ల పర్యవేక్షణలో ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా అంకురార్పణ, విశ్వక్షేణ పూజ, పుణ్యాహవచనం, నవధాన్యములను అంకురింపచేయుట, గరుడ పూజ, జయకేతనం ఎగురవేయుట కార్యక్రమములను ఆలయ ప్రధానార్చకులు రమణాచార్యులు,యా జ్ఞికులు భార్గవరామాచార్యులు, వంశీకృష్ణాచార్యులు, రమణయ్య ,ఈ ఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి పర్యవేక్షణ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలుగా ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు, ధర్మపత్ని శేషుకుమారి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కొత్తేరువ రామకృష్ణ రెడ్డి, కాశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి లు ధ్వజపటాన్ని ఎగురవేసినారు. ఈ కార్యక్రమం లో జవ్వాజి సత్యనారాయణ, దోగిపర్తి మ ల్లికార్జున రావు, కోలగట్ల భాస్కర రెడ్డి, భవనం రామకృష్ణారెడ్డి, కోలగట్ల కృష్ణారెడ్డి, కుందూరు చిన్న కాశిరెడ్డి పల్లపోతు ప్రసన్నాంజనేయులు హిమారాధిక దంపతులు, కోలగట్ల నారాయణరెడ్డి సూరె సువర్ణ, పోలేపల్లి లక్ష్మీ, భారతి శకుంతల, సుప్రజ, నక్క సరస్వతి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**- అభివృద్ధిలో భాగస్వామ్యం కండి**

**- ఎంపీపీ బెజవాడ**




అగ్నిన్యూస్,పెద్దారవీడు :పెద్దారవీడు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశపు హాలు నందు నేటి ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య తెలిపారు. జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మం డల కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు హాజరు కావాలన్నారు.అజెండా అంశముల వారిగా సమీక్ష నిర్వహిస్తా మని తెలిపారు. మండల పరిధిలోని అధికారులు మీ మీ శాఖలపై నివేదికలు తీసుకొని తప్పనిసరిగా హాజ రు కావలసినదిగా కోరడమైనది. మండల స్థాయి అధికారులు వారి అసిస్టెంట్ లను డిప్యూట్ చేయరాదని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య ఆదేశాలు జారీ చేశారు. సదరు సర్వ సభ్య సమావేశమునకు హాజరు కా ని అధికారులపై సంబంధిత జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపుతామన్నారు. కావున ప్రతి ఒక్కరు హాజరై మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, ఎంపీడీవో రాజుకుమార్ కోరారు.

## 5 ఆర్యవైశ్య కుటుంబాలు తెదేపాలో చేరిక





అగ్ని న్యూస్, కొనకనమిట్ల మండలంలోని ఎదురాళ్లపాడు గ్రామంలో వైసీపీకి చెందిన 5 ఆర్యవైశ్య కుటుంబాలు మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విఘ్నుష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు తమకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఐదేళ్లలో వైసీపీ అరాచక పాలన చూసాము అని రాష్ట్రం అభివృద్ధి కావాలంటే అక్కడ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఇక్కడ కందుల నారాయణ రెడ్డి ఎమ్మెల్యే గా గెలవాలని ఆకాంక్షించారు.

అలాగే కందుల రోహిత్ రెడ్డి తర్లుపాడు మండలం లోని తాడివారిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.

## ట్యాంకర్ బిల్లులు మంజూరు చేయించండి సారు...!



### - సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లిన తాటిపర్తి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒంగోలు విచ్చేసిన సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కలిసి వీటి బిల్లులు మంజూరు చేయించమని విన్నవించుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి తో పాటు ముఖ్యమంత్రి జగన్ ను తాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు లో కలిసి నీటి బిల్లులు మంజూరు చేయించమని కోరారు.ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన నీటి సమస్య, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారికి బిల్లులు చెల్లించాలని,అలాగే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. అంతే కాకుండా నియోజకవర్గం లోని మరి కొన్ని సమస్యల, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి తొందరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కు తాటిపర్తి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

Cell:9052053003
RR MAN POWERS Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.



Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఘనంగా అన్నా చైతన్య జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, ఎయంసీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు సమక్షంలో యువనేత డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం ఏఎంసి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా చైతన్య చేత వైసిపి నాయకులు కేక్ కట్ చేయించి స్వీట్స్ అందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైతన్యకు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్



డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, ఏ ఎం సి మాజీ చైర్మన్ లు గుంటక సుబ్బా రెడ్డి, గొలమారి శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్,బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్,ఏఎంసి వైస్ చైర్మన్ పానుగంటి మురళి, పట్టణ వైసిపిప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, ఏఎంసి డైరెక్టర్లు సయ్యద్ మక్బూల్ బాషా, ఈ రంగస్వామి గౌడ్ ఇందిర, నరసింహారెడ్డి,ఊటుకూరి సురేష్, మున్సిపల్ మాజీ ఇంచార్జి చైర్మన్ ఎస్ కె షేక్షావలి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కోశాధికారి రామడుగు వెంకట రమేష్, మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె ముహమ్మద్ రఫి,వైసిపి ప్రచార కమిటీ చైర్మన్ మయూరి ఖాసిం,మాజీ జడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి, వైసీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బట్టగిరి తిరుపతిరెడ్డి, తర్లుపాడు మండల వైసీపీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, వైసిపి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు దొంతా నాగరాజు గౌడ్,పార్టీ నాయకులు ఎం ఉత్తం కుమార్, కంభం నాయకులు రావూరి జనార్దన్, గోళ్ళ రత్నం తదితరులు ఉన్నారు.













# నిరు పేద వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ




అగ్ని న్యూస్, కొమరోలు:కొమరోలు మండలం ఇడమకళ్ళు గ్రామానికి చెందిన ఎస్సీ పాలెం నివాసి బద్దీటి ఏసోబు అనే నిరుపేద వికలాంగుడు పడుతున్న ఇబ్బందులు ఆ గ్రామస్తులు ద్వార తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు అమ్మఫౌండేషన్ సేవాసంస్థ కుటుంబ సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ కొనుగోలు చేసి శుక్రవారం వికలాంగుడు బద్దీటిఏసోబు కి ట్రై సైకిల్ అందచేశారు. వికలాంగుడు బద్దీటి ఏసొబు, అతని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు అమ్మఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తున్న అమ్మ ఫౌండేషన్ వారు మరింత అభివృద్ధి చెంది సమాజానికి ఉపయోగపడాలని స్థానిక గ్రామస్థులు కొనియాడారు.పేదలు, నిరుపేదలు , వికలాంగులు, వితంతువులు పేద విద్యార్థులు , బడుగు బహీనవర్గాల అభ్యున్నతికి అమ్మ ఫౌండేషన్ గతదశబ్దకాలంగా ఎనలేని సేవలు అందిస్తూ వారికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఆదుకుంటుంది. కోమరోలు మండలానికి చెందిన అమ్మ ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలను జిల్లా తెలుగురాష్ట్రల వ్యాప్తంగా అమలు చేస్తూ పలువురి అభినందనలు , ప్రశంసలు పొందుతున్నది. కాగ గిద్దలూరు నియోజకవర్గ పరదిలో నిరుపేద కుటుంబాలకు చెందిన వికలాంగుల, విద్యార్థుల సమాచారాన్ని తమకు అందచేసి వారికి అమ్మ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు సహకారంతో సహాయం అందించేందుకు తోడ్పాటు అందించాలని కోశాధికారి సుధాకర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఇడమకళ్ళు లో జరిగిన ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో బత్తుల కేశవ గౌడ్ , ఓబుల్ రెడ్డి , గురుస్వామి రెడ్డి , మల్లికార్జున యాదవ్, కాశీరావు , చలిజాముల వెంకటయ్య , రవి, బొంత నారాయణ రెడ్డి , సయ్యద్ బాష , ఏసోబు, కిట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలి

## - ఏపీ స్టేట్ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు లో దాతల సహకారంతో విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపం నందు జరిగిన ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతి కోసం అమరత్వం చెందిన రోజు ఫిబ్రవరి 22 వర్ధంతిని వైభవంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ గొటికె రవీంద్రారెడ్డి అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు వీర సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ సామ్రాజ్య వాదుల ఖబంద హస్తాల నుండి భారతదేశాన్ని విముక్తి చేసేందుకు జరిగిన పోరాటంలో రాయలసీమకు జరిగిన తీవ్ర అన్యాయాలపై కన్నెర చేసినయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సొంత సైన్యాన్ని కూడగట్టుకొని బ్రిటీష్ వారిపై విరుచుకుపడి తుదకు ఉరికొయ్యను ముద్దాడిన భారత ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి త్యాగ పురుషులను గిద్దలూరులో బి యస్ నారాయణరెడ్డి ద్వారా గుర్తు చేసుకోవడం ఆనందంగా గర్వంగా ఉందన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)